www.jananinadam.com RNI NO.TELTEL/12314

# జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

Follow :

Simultaneously published from Asifabad & Hyderabad.

ఎడిటర్ జాధవ్ రోహిదాస్ | సంపుటి : 1 సంచిక:154 | ఆది వారం 15-12- 2024 | పేజీలు: 5 వెల: రూ.3.00



విలెకర్లు కావలెను


జననినాదం

ప్రతి అక్షరం సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక

http://www.newspulseagency.com
/"user sridharvarmanani@gmail.com"pas
Nani@123

సమాజం,స్థానిక రాజకీయ అంశాలపట్లకనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,ఓర్పు,నేర్పు గల అభ్యర్థులకు (జననినాదం) తెలుగుదినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తిగల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్ 9550100197 9490111460



2వ పేజీలో...

## మహిళపై చిరుత దాడి

### తలకు తీవ్ర గాయాలు.. రిమ్స్ ఆసుపత్రికి తరలింపు

ఆదిలాబాద్,: ఆదిలాబాద్ జిల్లాలో మరోసారి చిరుత విరుచుకుపడింది. బజార్ హత్నూర్ మండలం డెడ్రా లో బహిర్భూమికి వెళ్లిన మహిళపై చిరుత దాడి చేసింది. చిరుత దాడిలో ఆమెకు తీవ్ర గాయాల య్యాయి. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న బాధితురాలిని స్థానికులు గమనించి.. చికిత్స నిమి త్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. బాధితు రాలిని భీమాబాయిగా గుర్తించారు.




## భారత రాజ్యాంగం.. ఎందరో మేధావుల.. ఆలోచనల నుంచి పుట్టింది

న్యూఢిల్లీ : రాజ్యాంగం.. ఆధునిక భారతదేశ డాక్యుమెంట్ (పత్రం) అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం లోక్‌సభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ సభలో ప్రసంగించారు. భారత రాజ్యాంగం.. మన దేశం యొక్క తత్వశాస్త్రం నుండి ఆలోచనల నుండి లిఖించడం జరిగిందని రాహుల్ పేర్కొన్నారు.'నేను గతంలో అభయ ముద్ర గురించి మాట్లాడాను. నిర్భయత, సత్యం, అహింస గురించి మాట్లాడాను. అభయ ముద్రకు సంబంధించి హౌస్‌లో వివిధ మతాల చిత్రాలను చూపించాను. ప్రపంచంలోనే ఎక్కువ కాలం తీసుకుని రాసిన లిఖిత రాజ్యాంగం.. మన భారత రాజ్యాంగమని పెద్దలు చెబుతారు. మన రాజ్యాంగం ఎందరో మేధావుల ఆలోచనల నుండి, దేశ తత్వశాస్త్రం నుండి రచించడం జరిగింది. రాజ్యాంగాన్ని చదివినప్పుడు%% అంబేద్కర్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూల గొంతులు, ఆలోచనలే మనకు వినిపిస్తాయి. వారికి మన దేశంలోని పురాతన సంస్కృతీ సంప్రదాయాల నుండే ఆ ఆలోచనలు వచ్చాయి. మన రాజ్యాంగం గురించి మాట్లాడినప్పుడుకానీ, దాన్ని చదివినప్పుడు కానీ అది మన ఆధునిక భారత పత్రమని స్పష్టమవుతుంది' అని ఆయన అన్నారు. రాజ్యాంగంపై చర్చ సందర్భంగా.. ప్రజలకు తాము అభయ ముద్ర గురించి చెబుతుంటే..



## కేంద్ర మంత్రిగా పవన్..

తిరుపతి, డిసెంబర్ 14,: ఏపీ రాజకీయాల్లో ఊహించని మార్పులు జరగబోతున్నా యా? సీఎం చంద్రబాబు-డిప్యూటీ సీఎం పవన్ ఆలోచనకు మోదీ సర్కార్ ఓకే చెప్పిందా? జమిలి ఎన్నికల నేపథ్యంలో ఈ ప్లాన్ చేశారా? కేంద్రం నుంచి ఏపీకి పెద్ద మొత్తంలో నిధులు రావడం ఖాయమా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.దేశంలో జమిలి ఎన్నికలు వేడి కొనసాగుతోంది. దీనికి సంబంధించి రేపో మాపో మోదీ సర్కార్ పార్లమెంట్‌లో బిల్లు పెట్టబోతోంది.

2వ పేజీలో...

## చిరుత పులి దాడిపై మంత్రి సీతక్క ఆరా



జననినాదం,ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి 14: ఆదిలాబాద్ జిల్లా బజార్హాత్నూర్ మండలం డెడ్రా గ్రామంలో అర్క భూంబాయి (52) అనే మహిళ పై చిరుత పులి దాడి చేసి గాయపర్చిన ఘటన పట్ల మంత్రి సీతక్క దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు. అటవీశాఖ పీసీసీఎఫ్ డోబ్రియాల్ తో ఫోన్ లో మాట్లాడి చిరుత దాడికి సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న ఈ గ్రామంలో ఉదయం వ్యక్తిగత పనుల నిమిత్తం గ్రామం చివరకు వెళ్లిన మహిళపై చిరుత దాడి చేసినట్లు అధికారులు మంత్రికి తెలిపారు. ఈ చిరుత మహారాష్ట్ర సరిహద్దు నుండి ఆదిలాబాద్ లోకి ప్రవేశించినట్లు తెలిపారు.పశువుల మంద మేత మేస్తున్న సమయంలో వాటి పై దాడి చేయబోయిన చిరుత, మహిళ కదలికలను గుర్తించి అకస్మాత్తుగా దాడి చేసినట్లు వివరించారు. గాయపడిన మహిళలను వెంటనే ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. పూర్తిగా కోలుకున్నాక డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపిస్తామని డాక్టర్లు తెలిపినట్లు మంత్రికి వివరించారు. ఇప్పటికే వారికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించినట్లు స్పష్టం చేశారు. చిరుత దాడి నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, చిరుత కదలికల పై నిఘా పెట్టాలని మంత్రి ఆదేశించారు.




2వ పేజీలో...

## ఎట్లుండే తెలంగాణ ఎట్ల అయింది

### ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పిల్లల పోటీ గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తోంది.. కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్ 14 : ఎట్లుండే తెలంగాణ.. ఎట్ల అయింది.. ముఖ్యంగా గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేటీ ఆర్ ట్వీట్ చేశారు. సంక్షేమ పాఠ శాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లిదండ్రులలో ఆవేదన రేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.



## ఆస్పత్రిలో చేరిన అద్వానీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14, : బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను ఢిల్లీలోని అపోలో ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. కాగా గతంలో కూడా అద్వానీ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ చాలాసార్లు ఆస్పత్రి పాలయ్యారు. ప్రస్తుతం ఆయన వయస్సు 97 ఏళ్లు. రెండు రోజుల క్రితం అద్వానీ ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారు. ఈ ఏడాది ప్రారంభంలోనూ వృద్ధాప్య సమస్యలతో ఆస్పత్రికి వచ్చారు.దేశ విభజనకు ముందు ప్రస్తుతం పాకిస్థాన్ భూభాగంలోని కరాచీలో 1927 నవంబరు 08న అద్వానీ జన్మించారు.



## ప్రార్థనా స్థలాల చట్టంపై పదే పదే చర్చ ఎందుకు?

ఢిల్లీ,: భారతదేశం లౌకిక దేశం. పౌరులు స్వేచ్ఛగా తమ మతాలను ఆచరించవచ్చు. మత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడటం ప్రభుత్వాల విధి. అలాగే మతం ప్రాతిపదికన ప్రభుత్వాలు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకూడదు. ఇక, మత స్వేచ్ఛకు సంబంధించిన ఎన్నో చట్టాలు ఉన్నాయి. వాటిలో ప్రముఖమైనది ప్రార్థనా స్థలాల చట్టం. 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు అస్థిత్వంలో ఉన్న మతపరమైన కట్టడాలు. వాటి గుర్తింపు, స్వభావాన్ని, నిర్మాణాన్ని రక్షించేందుకు ఉద్దేశించిన చట్టం ఇది. మతపరమైన కట్టడాలు అంటే అవి దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారా లు...ఏవైనా కావచ్చు, 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు వాటి స్వరూపం ఎలా ఉందో అలాగే కొనసాగించాలని ఈ చట్టం చెబుతోంది. అయోధ్యలో బాబ్రీ మసీదు స్థానంలో రామ మంది రం నిర్మించాలని బీజేపీ నాయకత్వంలో చేపట్టిన ఉద్యమం బలం పుంజుకోవడంతో కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1991లో 'ది ప్లేస్ ఆఫ్ వర్షిప్ (స్పెషల్ ప్రొవిజన్స్)' చట్టం తీసుకొచ్చింది.

2వ పేజీలో...



## కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం

- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన హరీశ్‌రావు
- వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో కలవరం
- కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించలేరా..? : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 14 : విద్యార్థుల ఆరోగ్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తద్వారా విద్యార్థులు ప్రాణాలు సంకటంగా మారాయని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మం త్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రి లో చికిత్సపొందుతున్నవిద్యార్థి ని లీలావతిని హరీశ్‌రావు పరా మర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లా డారు. వికారాబాద్ జిల్లా తాం డూరు గిరిజన ఆశ్రమ పాఠశాల లో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు.

Nani@123



# ప్రార్థనా స్థలాల చట్టంపై పదే పదే చర్చ ఎందుకు?

మొదటిపేజీ తరువాయి...

అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ దీనిని గట్టిగా వ్యతిరేకించింది. 1991లో అమల్లోకి వచ్చిన ఈ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. సర్వోన్నత న్యాయస్థానం ఇప్పుడు వాటిని విచారిస్తోంది. కాగా, మతపరమైన ప్రార్థనా స్థలాలను సర్వే చేయాలని కోరుతూ కొత్తగా దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించరాదని, ప్రస్తుతం విచారణలో ఉన్న పిటిషన్లపై తాత్కాలిక లేదా తుది ఉత్తర్వులు జారీ చేయరాదని దేశంలోని అన్ని కోర్టులను సుప్రీంకోర్టు తాజాగా ఆదేశిం చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబం ధనల చట్టం,1991చెల్లుబాటుపై విచారణ జరిపి, తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు కోర్టులు సంయమనం పాటించాలని తెలిపింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. దీంతో జ్ఞానవాపి, మథుర, సంభల్ సహా 10 మసీదులు, దర్గాలపై హిందూ పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ నిలిచిపోయింది. వీటి మతపరమైన అసలు స్వభావాన్ని తెలుసుకునేందుకు సర్వే చేయాలని ఈ పిటిషనర్లు కోరుతున్నారు. సీజేఐ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 6 పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలను ఇచ్చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 నిబంధనలను సవాల్ చేస్తూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్ కూడా వీటిలో ఉంది. ఈ పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రార్థనా స్థలాల చట్టం1991 మీద దాఖలైన పిటిషన్ విషయంలో సుప్రీంకోర్టు చెప్పబోయే తీర్పు మీద దేశంలో ప్రస్తుతం వివాదంలో చిక్కుకున్న డజన్ల కొద్దీ ప్రార్థనాలయాల భవిష్యత్ ఆధారపడి ఉంది. ఇందులో ఎక్కువ భాగం కట్టడాలు ముస్లింలకు చెందినవి. వీటి మీద హిందూ సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. కోర్టు కేసుల్లో చిక్కుకున్న వాటిలో జ్ఞానవాపి, షాహి ఈద్గా, వారణాసి, మథురలోని రెండు వివాదాస్పద మసీదులు ఉన్నాయి. రెండు వారాల కిందట అజ్మీర్ దర్గా విషయంలో దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం రాజస్థాన్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అజ్మీర్‌లో ప్రతిరోజూ వేలమంది సందర్శించే 13వ శతాబ్దానికి చెందిన ఈ సూఫీ మందిరాన్ని హిందూ ఆలయం మీద నిర్మించారని కోర్టులో పిటిషన్ దాఖలైంది. నెల రోజుల కిందట ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ 16వ శతాబ్దానికి చెందిన మసీదులో సర్వే నిర్వహించాలని కోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. ఇందులో నలుగురు మరణించారు. సర్వే నిర్వహించాలన్న కోర్టు నిర్ణయంపై ముస్లిం సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కోర్టులు సర్వేకు ఆదేశాలు జారీ చేసినప్పుడల్లా ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి. జ్ఞానవాపి మసీదు విషయంలోనూ ఇదే జరిగింది. 17వ శతాబ్దంలో కాశీ విశ్వనాధుడి ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మసీదు నిర్మించారని హిందూ సంఘాలు ఆరోపించాయి. జ్ఞానవాపి మసీదులో సర్వే నిర్వహించాలన్న కోర్టు ఆదేశాలను ముస్లిం సంఘాలు వ్యతిరేకించాయి. ఇది 1991 ప్రార్థనా స్థలాల చట్టానికి విరుద్ధమనేది వారి వాదన. అయితే 2022లో సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ సర్వేను ఆపాలని చెప్పలేదు. 1947 ఆగస్టు 15నాటికి ఉన్నప్రార్థనాలయాల స్వభావాన్ని మార్చడానికి ప్రయత్నించనంత వరకు, వాటిపై దర్యాప్తును 1991 చట్టం నిరోధించలేదని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. ఈ ఉత్తర్వులను అనేక మంది విమర్శించారు. వివిధ ఆరోపణల వల్ల స్థలాల చారిత్రక స్థితిని నిర్ణయించడం అనేది మతాల మధ్య ఘర్షణలను, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చట్టాన్ని తొలగించినా లేక బలహీనపరిచినా అది ఇలాంటి అనేక పిటిషన్లకు గేట్లు తెరవడం లాంటిదేనని ప్రతిపక్ష నాయకులు, ముస్లిం సంఘాల నేతలు భావిస్తున్నారు. దీని వల్ల దేశంలో హిందువులు, ముస్లింల మధ్య మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉ ందని అంటున్నారు.

# కేంద్ర మంత్రిగా పవన్...

మొదటిపేజీ తరువాయి...

ఆ తర్వాత జేపీసీకి ఇవ్వాలని నిర్ణయించు కుంది. ఆ తర్వాత ఈ బిల్లుకు ఆరేడు సవరణలూ జరగనున్నాయి. కాకపోతే మోదీ సర్కార్‌ను ఒకటే వెంటాడుతోంది. ఈసారి సౌత్‌లో ఎక్కువ సీట్లు సాధించాలనే కమలనాథులు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా పావులు కదుపుతోంది. రీసెంట్ జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ ఛరిష్మా కలిసొచ్చింది. దీంతో మూడింట రెండొంతుల మెజార్టీ బీజేపీ కూటమి దక్కించుకుని ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకుంది. పవన్ ఛరిష్మాను గుర్తించిన బీజేపీ పెద్దలు పవన్ కల్యాణ్ తమ పార్టీ స్టార్ క్యాంపెయినర్ గా వినియోగించుకోవాలని భావిస్తోంది. అందుకు పవన్ అంగీకరిస్తారా? అన్నది అసలు పాయింట్. నార్త్‌లో బీజేపీ బలంగా ఉన్నా, సౌత్‌లో మాత్రం బలహీనంగా కనిపిస్తోంది. సీట్లు పెరిగిన సందర్భం కనిపించలేదు. తమిళనాడు, కేరళ, కర్ణాటక ఇలా ఏ రాష్ట్రం చూసినా బీజేపీకి పెద్ద లోటు కనిపిస్తోంది. దాన్ని భర్తీ చేసేందుకు బీజేపీ హైకమాండ్ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. పవన్ కల్యాణ్ కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటే, దక్షిణాదికి సరైన స్టార్ క్యాంపెయినర్ లభించినట్లు అవుతుందన్నది కమలనాథుల ఆలోచనగా చెబుతున్నారు. దీనికితోడు జమిలి ఎన్నికలు 2028లో జరగడం ఖాయమనే ప్రచారం లేకపోలేదు. ఇక ఏపీ విషయానికొద్దాం.. రీసెంట్‌గా నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటన చేయడంతో తెలుగు తమ్ముళ్లు కాసింత అసహనం వ్యక్తం చేశారట. తక్కువ సీట్లు గెలిచిన వారికి ఒకే కుటుంబంలో రెండు మంత్రి పదవులు ఎలా ఇస్తారంటూ నేతల మాటల చర్చ సీఎం చంద్రబాబు చెవిలో పడింది. రీసెంట్‌గా సీఎం చంద్రబాబు-డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. ఈ క్రమంలో నాగబాబుకు మంత్రి పదవి ఇస్తే.. సీనియర్ల నుంచి ఏమైనా ఒత్తిడి రావచ్చనే చర్చ జరిగిందట. ఈ క్రమంలో నాగబాబు కేబినెట్‌లో చోటు కల్పించి, మోదీ కేబినెట్‌లోకి పవన్ వెళ్తే ఎలా వుంటుందనే చర్చ జరిగిందట. ఈ నేపథ్యంలో ఏపీ నుంచి ఓ వర్తమానం ఢిల్లీకి వెళ్లడం, అక్కడి బీజేపీ పెద్దలు అందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిపోయిందని పొలిటికల్ సమాచారం. మంత్రిగా ఉంటూనే నాగబాబు రాష్ట్ర వ్యవహారాలను చక్కబెట్టడానికి వీలవుతుందని అంటున్నారు. పవన్ కేంద్రమంత్రిగా ఉంటూ బీజేపీ పెద్దలతో నిత్యం టచ్‌లో ఉండటానికి ఇదొక మార్గంగా బాబు-పవన్ ద్వయం ఆలోచన. ప్రస్తుతం ఏపీ నుంచి ఇద్దరు కేంద్రమంత్రులున్నారు. అందులో ఒకరు రామ్మోహన్‌నాయుడు కాగా, మరొకరు పెమ్మసాని ఉన్నారు. దీనికి పవన్ కూడా తోడైతే రాష్ట్రానికి కావల్సిన నిధులు, ప్రాజెక్టులు తీసుకొచ్చే అవకాశముందని అంటున్నారు.

# మహిళపై చిరుత దాడి

మొదటిపేజీ తరువాయి...

బాధితురాలి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవలే కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ యువతిపై పులి దాడి చేసి ప్రాణాలు తీసిన సంగతి తెలిసిందే. జిల్లాలోని కాగజ్‌నగర్ మండల పరిధిలోని బెంగాలీ క్యాంపు ఆరో నెంబర్ విలేజ్ సమీపంలో గన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ కూలీకి వెళ్లింది. పత్తి చేనులో పత్తి ఏరుతుండగా.. పులి వెనక నుంచి అకస్మాత్తుగా దాడి చేసింది. ఊహించని పరిణామం యువతి పులిని ప్రతిఘటించలేకపోయింది. దీంతో పులి మహిళ మెడ భాగంలో తీవ్రంగా దాడి చేసింది. గమనించిన మిగతా కూలీలు కేకలు వేశారు. పులి అక్కడి నుంచి పారిపోయింది. మిగతా కూలీలు ఆమెను ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో లక్ష్మి ఆస్పత్రికి వెళ్లేలోగా మృతి చెందింది.

## ఎట్లుండే తెలంగాణ ఎట్ల అయింది

మొదటిపేజీ తరువాయి...

బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారని కేటీఆర్ విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ పడితే ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు. గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు.. పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి. కెమెరాల ముందు హంగామా చేసుడు కాదు.. గురుకుల బిడ్డల గుండెచప్పుడు వినండి. మంది మార్బలంతో దండయాత్ర చేయకండి.. గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి అని కేటీఆర్ సూచించారు. చివరకు ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆస్పత్రిలో చేరిన అద్వానీ

మొదటిపేజీ తరువాయి...

జాతీయ పార్టీకి బీజేపీ నిర్మాణంలో అద్వానీ అత్యంత కీలక పాత్ర పోషించారు. 1980లో బీజేపీ ఆవిర్భావం మొదలుకుని ఆ పార్టీకి సుదీర్ఘకాలం పాటు అధ్యక్షుడిగా ఆయన సేవలందించారు. 1986 నుంచి 1990 వరకు, 1993 నుంచి 1998 వరకు, 2004 నుంచి 2005 వరకు అద్వానీ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు. 1980 -1990 మధ్య కాలంలో బీజేపీని బలమైన జాతీయ శక్తిగా తీర్చిదిద్దడంలో అద్వానీ సఫలీకృతమయ్యారు. 1984లో కేవలం 2 స్థానాల్లో గెలిచిన బీజేపీ.. 1989లో 86 లోక్‌సభ స్థానాల్లో గెలిచింది. 1992లో 121 స్థానాలు, 1996లో 161 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. దేశ స్వాతంత్ర చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ నాటి ఎన్నికల్లో రెండో స్థానానికి పడిపోయింది. అయోధ్యలో రామాలయ నిర్మాణం కోసం అద్వానీ చేపట్టిన ఉద్యమం బీజేపీ నిర్మాణానికి ఎంతో దోహదపడింది. 1999 నుంచి 2004 మధ్య కాలంలో నాటి ప్రధాని వాజ్‌పేయి హయాంలో అద్వానా కేంద్ర హోం మంత్రిగా.. ఆ తర్వాత డిప్యూటీ ప్రధానిగా సేవలందించారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు అద్వానీ పార్లమెంటు సభ్యుడిగా సేవలందించారు.

# ఎందరో మేధావుల ఆలోచనల నుంచి పుట్టింది

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వం మాత్రం వారి బొటనవేళ్లను నరుకుతామంటోందని రాహుల్ వ్యాఖ్యానించారు. ఏకలవ్యుని బొటనవేలు తీసుకున్న ద్రోణుడు%ా% ఆయనను విలువిద్యకు దూరం చేసినట్లే.. ప్రభుత్వం ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తోందనే ఉద్దేశంతో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'సైన్యంలోకి అగ్నివీర్ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడే మీరు దేశ యువత బొటన వేళ్లను నరికేశారు. ఏకంగా 70 పరీక్షా పేపర్ లీకేజీలు జరిగినప్పుడే మీరు దేశ యువత బొటన వేళ్లను తెగ్గొట్టారు. ఇప్పుడు కూడా రైతులు మద్దతు ధర కల్పించమని డిమాండ్ చేస్తుంటే.. మీరు మాత్రం అదానీ, అంబానీలకు లాభాలు కట్టబెడుతూ రైతుల బొటనవేళ్లను నరికేస్తున్నారు' అంటూ రాహుల్ కేంద్ర ప్రభుత్వంపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 'మేం ప్రజలకు అభయ ముద్ర గురించి చెబుతున్నాం. భయం వద్దు, ధైర్యంగా ఉండాలని అభయమిస్తున్నాం. మీరు మాత్రం వారి బొటన వేళ్లను నరికేస్తాం అంటున్నారు. అదే మీకూ, మాకు ఉన్న తేడా' అని రాహుల్ వ్యాఖ్యానించారు.

# వేకువతోనే మెలకువ ఇలా..



జీవితంలో ఉత్పాదకత పెరగడానికి, మానసిక, శారీరక ఆరోగ్యానికి తొందరగా నిద్రలేవడం గొప్ప ఔషధం. అయితే చాలామందికి తెల్లవారినా అలానే నిద్రపోవడం అలవాటుగా ఉంటుంది. ఈ మత్తును వదిలించుకుని ఉదయమే నిద్ర లేవడం, రోజును శక్తిమంతంగా, సానుకూల దృక్పథంతో మొదలుపెట్టడానికి కొన్ని చిన్న మార్పులు చేసుకోవాలి. ఈ ఐదు చిట్కాలు పాటిస్తే పొద్దున్నే లేవడం అనేది ఓ పోరాటం కానేకాదు.

**అలారం దూరంగా:** పడుకునే ముందు గడియారం అలారం పెట్టుకుని దగ్గరగా కాకుండా గదిలో ఇంకో మూలన ఉంచాలి. దీంతో కొంత దూరం నడిచి ఆపేస్తాం. ఈ చిన్న పనితో మన మత్తు వదిలిపోతుంది. మరో మాట గడియారం కొంత ఎత్తులో, అలారం కొంచెం పెద్దశబ్దంతో పెట్టుకుంటే దాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితి తలెత్తదు.

**మళ్లీ పక్క చూడొద్దు:** అలారం ఆపేయగానే మళ్లీ దుప్పటి కప్పుకోవాలనే ఆలోచన రానీయకూడదు. కాబట్టి, మళ్లీ పక్క వైపు చూడకుండా మనసును స్థిరంగా ఉంచుకోవాలి. అలారం ఆపేశాక కిటికీల కర్టెన్లు తీయడం, సూర్యకాంతిని చూడటం లాంటివి చేస్తే శరీరంలో జీవ గడియారానికి పొద్దుపొడిచిందనే విషయం అర్థమైపోతుంది.

**చల్లనీళ్లతో స్నానం:** చల్లటి నీళ్లు అంటే భయపడిపోతాం. కానీ, చన్నీటి స్నానం మన శరీర రక్త ప్రసరణను పెంచుతుంది. మనసును రిఫ్రెష్ చేస్తుంది. నాడీ వ్యవస్థను చురుగ్గా మారుస్తుంది. ఇది రోజంతా మంచి మూడ్‌తో శక్తిమంతంగా ఉండేలా చేస్తుంది. అంతేకాదు చల్లనీళ్లతో ముఖం కడుక్కున్నా మంచి ఫలితమే కనిపిస్తుంది.

**మితంగా ఆహారం:** పడుకోవడానికి ముందు ఎక్కువగా తింటే నిద్రలో ఆటంకం కలుగుతుంది. కాబట్టి, తక్కువ మోతాదులో తినాలి. అలాగే తొందరగా నిద్రపోవాలి. ఏడు నుంచి తొమ్మిది గంటల నిద్ర మంచిదని అధ్యయనాలు వెల్లడించాయి.

**వారాంతాల్లో అతి నిద్ర వద్దు:** ఐదారు రోజులు పనిచేసిన తర్వాత వీకెండ్స్‌లో ఎక్కువసేపు నిద్రపోతుంటాం. అయితే, వారాంతాల్లో కూడా మిగిలిన రోజుల నిద్రా చక్రాన్నే అనుసరించాలి. కాబట్టి, కష్టంగా అనిపించినప్పటికీ వారాంతాల్లో ఎక్కువసేపు నిద్రపోయే అలవాటును కూడా మానుకోవాల్సిందే.

# కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం

మొదటిపేజీ తరువాయి...

మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి వారికి చికిత్స అందించారని పేర్కొన్నారు. నాలుగు రోజులు గడించినా అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్‌పై ఉండటం చూస్తే మనసు కలిచివేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. మొన్న శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం. చూడడానికి వెళ్తే ప్రతిపక్ష నాయకులను అడ్డుకుంటారు. సబితా ఇంద్రా రెడ్డిని, సత్యవతి రాథోడ్‌ని అరెస్టు చేశారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తుపై లేదా? నిన్న నల్గొండ %-% కేతేపల్లి మండలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురయ్యాడు. ఆసుపత్రి పాలయ్యాడు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాక్‌లు నిత్య కృత్యం అవుతున్న ప్రభుత్వం ముద్దు నిద్ర వీడడం లేదు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# డ్రైఫ్రూట్స్ నానబెట్టాలా!



ఆరోగ్యంపై శ్రద్ధఉన్న వాళ్లు తమఆహారంలో ఎండుఫలాలను తప్పక చేర్చుకుంటారు. వీటిల్లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్యప్రయోజనాలు సమకూరుతాయి. అయితే, కొన్ని డ్రైఫ్రూట్స్‌ను తినడానికి ముందు నీళ్లలో నానబెట్టడం మంచిది. ఇలా చేయడం వల్ల వాటిలో పోషక విలువ పెరుగుతుంది. తేలిగ్గా అరిగిపోతాయి. మరికొన్నిటినేమో నానబెట్టకుండానే తినేయాలి.

ఎండుద్రాక్ష : ఎండుద్రాక్షలను నీళ్లలో నానబెట్టి తింటే జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఎంతో మంచిది. నీళ్లలో నానబెట్టడం వల్ల ఎండుద్రా క్షలు మళ్లీ హైడ్రేట్ అవుతాయి. దీంతో తేలిగ్గా అరిగిపోతాయి. మలబద్ధకం నివారణలో సాయపడతాయి. పైగా నానబెట్టిన ఎండుద్రాక్షలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయులు కొంచెం అదుపులో ఉంటాయి.

బాదం: ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, అత్యవసర మైన విటమిన్లకుబాదం ప్రసిద్ధి. రాత్రిళ్లు బాదంపప్పును నీళ్లలో నానబెట్టి, ఉదయం పరగడుపునే తింటే మన శరీరంలో అరుగుదలకు దోహద పడే ఎంజైమ్‌లు చురుకుదనం పొందు తాయి. ఇంకా విటమిన్ ఇ, మెగ్నీషియం లాంటి పోషకాలు శరీరానికి అందే పరిమాణం పెరుగుతుంది. నీళ్లలో నానబెట్టడం వల్ల వాటిల్లో ఫైటిక్ ఆమ్లం మోతాదు తగ్గుతుంది. ఇది ఎక్కువగా ఉంటే మన శరీరం విటమిన్ల ను అరిగించుకునే సామర్థ్యం తగ్గుతుంది. కాబట్టి నానబెట్టిన బాదం తినాలి. ముఖ్యంగా జీర్ణ సమస్యలు ఉన్నవాళు ఇలాచేస్తే మంచిది.

వాల్‌నట్స్ : వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, యాంటి ఆక్సిడెం ట్లు, అత్యవసరమైన విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. వాల్‌నట్స్‌ను నానబెడితే వాటిలో టానిన్ మోతాదు తగ్గుతుంది. టానిన్ అలానే ఉంటే వాల్‌నట్స్ చేదుగా ఉంటాయి. వాటిని అరిగించుకోవడం కష్టంగాఉంటుంది. అందుకే వీటిని నానబెట్టడం వల్ల ఫైటిక్ ఆమ్లం తటస్థం కావడానికి దోహదపడుతుంది. మన శరీరానికి జింక్, ఐరన్, కాల్షియం లాంటి పోషకాలు అందే గుణం పెరుగుతుంది.

పిస్తా : వీటిని నానబెట్టకుండా తినడమే మంచిది. వీటిలో ఫైటిక్ ఆమ్లం తక్కువగా ఉంటుంది. పిస్తాలో ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. నానబెడితే పిస్తా మెత్తగా అయిపోతాయి. దీంతో వాటి రుచి మారిపోతుంది. కాబట్టి, మామూలుగా తినడం మంచిది.

కాజు : ఇవి మృదువుగా ఉండి మామూలుగా తిన్నప్పటికీ తేలిగ్గానే అరిగిపోతాయి. వీటిలో కూడా ఫైటిక్ ఆమ్లం తక్కువగానే ఉ ంటుంది. కాబట్టి నానబెట్టడం వల్ల పోషకాల విలువ మీద పెద్దగా ప్రభావం ఏమీ పడదు.

# బాపట్లలో దారుణం

గుంటూరు, డిసెంబర్ 14, : బాపట్ల జిల్లాలో ఘోర సంఘటన చోటు చేసుకుంది. ఆస్తుల కోసం ఏకంగా కన్న తల్లిదండ్రులనే కుమారుడు రోకలి బండతో అతి కిరాతకంగా దాడి చేసి హత్య చేశాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. నిందితులను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు హత్య కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన బాపట్ల జిల్లా బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం? అప్పికట్లలో స్కూల్ హెడ్ మాస్టార్‌గా పని చేసి పదవీ విరమణ పొందిన పి.విజయ భాస్కరరావు (74), వెకంట సాయి కుమారి (70) దంపతులు సొంతంగా గృహం నిర్మించుకుని ఉంటున్నారు. ఈ దంపతలకు కిరణ్ అనే కుమారుడు ఉ న్నాడు. కిరణ్ పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నాడు. అయితే తల్లిదండ్రులు, కుమారుడు మధ్య ఆస్తుల విషయంలో గొడవులు గత కొంతకాలంగా జరుగుతున్నాయి. కిరణ్ నాలుగు రోజుల క్రితమే అప్పికట్ల వచ్చాడు. అప్పటి నుంచి అప్పికట్లలోనే ఉంటూ తల్లిదండ్రులతో గొడవ పడుతున్నాడు. ఆస్తుల పంపకాల విషయంలో తల్లిదండ్రులకు ఆయనకు వివాదం ఏర్పడింది. దీంతో శనివారం తెల్లవారుజామున గాఢనిద్రలో ఉన్న తలిదండ్రులను కుమారుడు కిరణ్ రోకలి బండతో విచక్ష రహితంగా దాడి చేసి హతమార్చాడు. స్థానికులకు శబ్దాలు రావడంతో లేచి ఆ ఇంటి వద్దకు చేరుకున్నారు. రక్తకపు మడుగుల్లో ఉన్న వృద్ధ దంపతులను చూసి కన్నీరు మున్నీరు అయ్యారు. వెంటనే నిందితుడు కిరణ్‌ను స్థానికులు పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్న తరువాత, స్థానికులు నిందితుడు కిరణ్‌ను పోలీసులకు అప్పగించారు. పోలీసులు కిరణ్‌ను బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కన్న కొడుకే దారుణంగా హత్య చేయడంతో ఆ ప్రాంతంలో సంచలనమైంది. ఈ ఘటనతో అప్పికట్లలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. బంధువులు, స్థానికులు కన్నీరు మున్నీరు అయ్యారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిస్తారు. నిందితుడు, మృతుల కుమారుడు పోలీసులు అదుపులో ఉన్నాడు. ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ ఇంటివద్ద పోలీసులు పహారా కాశారు. బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు కుటుంబ సభ్యులను, నిందితుడు కిరణ్‌ను విచారిస్తున్నారు. డిఎస్పీతో పాటు బాపట్ల ఎస్ఐ తదితరులు ఉన్నారు. కిరణ్‌కు మతి స్థితిమితం పని చేయక సైకోలా ప్రవర్తిస్తాడని గ్రామస్థులు అంటున్నారు. గతంలో సొంత కొడుకునే హత్య చేశాడని, భార్య కూడా విడిచిపెట్టి వెళ్లిపోయిందని తెలిపారు. గత పది రోజుల నుంచి మెడిసన్ కూడా వాడటం లేదన్నారు. సొంత తల్లిదండ్రులనే హత్య చేస్తాడని అనుకోలేదని పేర్కొంటున్నారు.

## విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే
- ఎమ్మెల్యే శాసనసభ్యులు కోవ లక్ష్మి

**జననినాదం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల-కళాశాలలో ఏర్పాటుచేసిన కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్. పి. శ్రీనివాస్ రావు, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం దఅష్ట్యా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఇందులో భాగంగా విద్యార్థులకు 8 సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని తెలిపారు. ప్రభుత్వం గురుకులాలు, వసతి గఅహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్, ఆశ్రమ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషక విలువలు కలిగిన మెనూ ప్రకటించిందని, ప్రతిరోజు వివిధ రకాలైన మెనూను సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 110 విద్యాసంస్థలలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కామన్ డైట్ చార్జీలు 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు 950 రూపాయల నుండి 1 వేయి 330 రూపాయల వరకు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు 1 వేయి 110 రూపాయల నుండి 1 వేయి 740 రూపాయల వరకు, ఇంటర్ విద్యార్థులకు 1 వేయి 500 రూపాయల నుండి 2






వేల 100 రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం భారీగా పెంచడంతో పాటు విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన బోధనతో పాటు ఆరోగ్యం పై దఅష్టి సారించిందని, విద్యాలయాలలో వంటగది, భోజనశాల, సౌచాలయాలు, మూత్రశాలల శుభ్రతపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వీటి నిర్వహణ కొరకు రాబోవు 3 నెలల పాటు వంట సిబ్బందికి, వార్డెన్ లకు, ఇతర సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఇటీవల ప్రపంచ ఛాంపియన్షిప్ సాధించిన మన తెలుగు యువకుడు గూకేష్, ఈ గురుకులాలలో చదివి ఐ. ఎ. ఎస్. సాధించి మహారాష్ట్రలో సబ్ కలెక్టర్ గా పని చేస్తున్న దుర్గం రేవయ్యను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని ఉన్నత స్థాయిలకు ఎదిగి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు విద్యార్థుల బోధనపై దఅష్టి సారించాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై పాఠశాలలలో ఉండే విధంగా దఅష్టి సారించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు, పోషకులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల ఉపసంచాలకులు సజీవన్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గన్నారు.

## గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ కొరకు సర్వం సిద్ధం

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**




**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి14:** జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సెయింట్ క్లారెట్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రం ప్రాంగణం, ముఖ్య పర్యవేక్షకులు గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పర్యవేక్షించాలని, అవసరమైన ఫర్నిచర్, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల 15, 16 తేదీలలో ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం 2 పేపర్లు ఉంటాయని, పరీక్ష కేంద్రంలో అనుమతిలేని సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూలు గేటు బయట తీసుకొని పరీక్షా సమయం పూర్తయ్యే వరకు భద్రపరచాలని, అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఉదయం పరీక్షకు 9:30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు గేట్లు మూసి వేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించవద్దని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని తెలిపారు. అనంతరం కాగజ్ నగర్ పట్టణంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.



ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో దరఖాస్తుదారుల వివరాలు నమోదు చేసే సమయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



జననినాదం,బెజ్జూర్ 14:బెజ్జూర్ మండలం కఅష్ణపల్లి పెద్దవాగు సమీపంలో 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం రాత్రి పట్టుకున్నట్లు బెజ్జూర్ ఎస్సై కే.ప్రవీణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బెజ్జూరు మండలం నుండి మహారాష్ట్రకు బులోరా వాహనంలో 15 క్వింటాళ్ల పీడీఎస్ అక్రమంగా తరలిస్తుండగా, పక్కా సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, వాహనాన్ని 'పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. పీడీఎస్ బియ్యం తరలిస్తున్న ఎండీ నౌషాద్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## లోక్ అదాలత్ కు భారీ స్పందన

**జిల్లాలో 1732 కేసులు పరిష్కారం**
**ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం**



జననినాదం,ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి 14జిల్లా కోర్టు శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి భారీ స్పందన వచ్చిందని ఎస్పీ గౌస్ ఆలం పేర్కొన్నారు. పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఆయన మాట్లాడుతూ రాజీమార్గ వే రాజమార్గం అని ప్రజలు రాజీపడ్డారని తెలిపారు. జిల్లాలో మొత్తం 1732 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. మరో 39 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులు పోగొట్టుకున్న 8,46,764 డబ్బును తిరిగి వారికి అందించడానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్ రావుకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కఅతజ్ఞతలు తెలియజేశారు. కోర్టు డ్యూటీ పోలీస్ సిబ్బందితో పాటు ఆయా పోలీసు ఉన్నతాధికారులను ఆయన అభినందించారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

- కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి14: ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఏకలవ్య టి. జి. ఈ. ఎం. ఆర్. ఎస్. పాఠశాలలో డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరై పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, నిద్రించే గదులను పరిశీలించి మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం



చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు 8 సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషక విలువలు కలిగిన మెనూ ప్రకటించిందని, ప్రతిరోజు వివిధ రకాలైన మెనూను సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కామన్ డైట్ చార్జీలు 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు 950 రూపాయల నుండి 1 వేయి 330 రూపాయల వరకు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు 1 వేయి 110 రూపాయల నుండి 1 వేయి 740 రూపాయల వరకు, ఇంటర్ విద్యార్థులకు 1 వేయి 500 రూపాయల నుండి 2 వేల 100 రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం భారీగా పెంచడంతో పాటు విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గన్నారు.

## జిల్లా కోర్టు నిర్మాణం కోసం స్థల పరిశీలన



**జననినాదం,మంచిర్యాల జిల్లా ప్రతినిధి 14:** నస్పూర్ పట్టణంలో జిల్లా కోర్టు శాశ్వత నిర్మాణం కోసం మంజూరు చేసిన స్థలాన్ని శనివారం జిల్లా న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్ రెడ్డి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ సంపత్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ కోర్టుకు కేటాయించిన ఐదెకరాల భూమి వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, గంగయ్య న్యాయవాదులు నటేశ్వర్, సందాని, రవీందర్, అనిల్, స్వామి, కనకయ్య, శ్రీనివాస్, దివాకర్, ప్రదీప్ చంద్ర, వెంకన్న, గురువయ్య, ఫిరోజ్, నరేందర్,సాగర్, ఆంజనేయులు, శేఖర్, నస్పూర్ తహసీల్దార్ పిప్పర శ్రీనివాస్, ఆర్ ఐ, సంబంధిత అధికారులు పాల్గన్నారు.

ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దఅష్టి సారిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిన సందర్భంగా జిల్లాలోని వాంకిడి మండల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు 8 సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచిందని తెలిపారు. ప్రభుత్వం గురుకులాలు, వసతి గఅహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్, ఆశ్రమ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషక విలువలు కలిగిన మెనూ ప్రకటించిందని, ప్రతిరోజు వివిధ రకాలైన మెనూను సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 110 విద్యాసంస్థలలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కామన్ డైట్ చార్జీలు 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు 950 రూపాయల నుండి 1 వేయి 330 రూపాయల వరకు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు 1 వేయి 110 రూపాయల నుండి 1 వేయి 740 రూపాయల వరకు, ఇంటర్ విద్యార్థులకు 1



వేయి 500 రూపాయల నుండి 2 వేల 100 రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం భారీగా పెంచడంతో పాటు విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సౌకర్యాలను కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.

## బెల్లంపల్లిలో 80 గ్రాముల గంజాయి పట్టివేత



జననినాదం,బెల్లంపల్లి 14:మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 80 గ్రాముల గంజాయితో ఇద్దరు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ముందు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న పెద్దపెల్లి జిల్లా అంబేద్కర్ నగర్ కు చెందిన ఎండీ. జావీద్, ఎండీ. సల్మాన్ అనే ఇద్దరు వ్యక్తుల వద్ద 80 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. గంజాయి తరలింపు సమాచారం మేరకు రైల్వే స్టేషన్ వద్ద నిందితులను పట్టుకున్నారు. పంచనామా చేసి బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు గంజాయితో సహా నిందితులను తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను పట్టుకున్న వారిలో టూ టౌన్ ఎస్ఐ మహేందర్ ఉన్నారు.

## మహిళపై చిరుత పులి దాడి

### భయాందోళనలో ప్రజలు

జననినాదం,ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి 14:జిల్లాలో పులి సంచరించడం.. ఆవులపై దాడి చేయడం.. బోథ్ నియోజకవర్గంలోని చిరుత ఆవులపై దాడితో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. శనివారం ఉదయం ఏకంగా చిరుత ఒక మహిళ పైన దాడి చేయడంతో ప్రజలు భయపడుతున్నారు. వివరాల్లోకి వెళితేబజార్ హత్నూర్ మండలంలోని డెద్రా గ్రామానికి చెందిన అర్కా భీమాబాయి బహిరభూమికి వెళ్లిన సమయంలో చిరుతపులి దాడి చేసింది. చిరుత దాడిలో మహిళకు గాయాలవ్వడంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని రిమ్స్ కు తరలించారు. మహిళపై చిరుత దాడి చేయడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. దాడి చేసిన ప్రదేశాన్ని ఫారెస్ట్ అధికారులు పరిశీలిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం పులి దాడిలో మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే.

## విద్యారంగానికి ప్రాధాన్యం

### మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

భద్రాద్రి కొత్తగూడెం: కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో కొత్త ఫుడ్ మెనూను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి తుమ్మల భోజనం చేశారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచామన్నారు. భావితరాలకు సరైన సదుపాయాలు కల్పిస్తే ప్రపంచాన్ని గెలుస్తారన్నారు. ప్రభుత్వం ఇబ్బందుల్లో విద్యార్థుల డైట్ ఛార్జీలు పెంచడంతో పాటు రూ.500 కోట్లు విడుదల చేశామన్నారు. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఎల్ఏ జారే ఆదినారాయణ, అధికారులు పాల్గొన్నారు.

## చలికాలంలో పిల్లల విషయంలో..

# ఈ జాగ్రత్తలు తప్పనిసరి!



తల్లిదండ్రులు పిల్లలను చిన్నప్పటి నుంచి ఎంతో జాగ్రత్తగా చూసుకుంటారు. ఒక్క క్షణం కూడా వాళ్లను వదిలిపెట్టకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటారు. పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకున్న సరే.. వాళ్లకి ఏదో ఒకటి అవుతుంది. పిల్లలకు ఐదేళ్లు వచ్చే వరకు తల్లిదండ్రులు కంటికి రెప్పలా కాపాడుకోవాలి. అయితే సీజన్ మారే కొలది పిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా శీతాకాలం ప్రారంభం అవుతుందంటే పిల్లల విషయంలో తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే చలికాలంలో సాధారణంగా మనవే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటాం. అలాంటిది పిల్లలు తట్టుకోవడం చాలా కష్టం. ముఖ్యంగా అప్పుడే పుట్టిన పిల్లలు అయితే చెప్పక్కర్లేదు. వీరి చర్మం చాలా లేతగా ఉంటుంది. చలికి, వేడికి అంతగా తట్టుకోలేరు. అయితే కొందరు తెలియక చేసిన కొన్ని తప్పుల వల్ల పిల్లలు చలికాలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఏ కాలమైన పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. అందులోనూ చలికాలమంటే తప్పకుండా తీసుకోవాలి. మరి ఈ కాలంలో పిల్లల విషయంలో తీసుకోవాల్సిన ఆ జాగ్రత్తలేంటో ఈ స్టోరీలో చూద్దాం.

చలికాలంలో పిల్లలకు గాలి తగలకుండా చూసుకోవాలి. వారికి బయట నుంచి వచ్చే చల్ల గాలి సోకకుండా జాగ్రత్త పడాలి. వారికి దుప్పటి లేదా స్వెటర్ వంటివి వేయాలి. అయితే కొందరు చలి వేయకుండా ఉండాలని బరువు దుప్పట్లను కప్పేస్తారు. ఇలా చేయకూడదని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే బరువు దుస్తులను పిల్లపై కప్పి ఉంచడం వల్ల వారికి కొన్నిసార్లు ఊపిరి ఆడదు. అలాగే వారు చేతులు, కాళ్లు కూడా కప్పలేరు. దీని వల్ల పిల్లలు అసౌకర్యంగా భావిస్తారు. కాబట్టి చలిని తట్టుకునే తక్కువ బరువు ఉండే దుప్పట్లను పిల్లలకు కప్పండి. పిల్లలకు వేసే లో దుస్తులు కూడా కాస్త దట్టంగా ఉండేవి వేయండి. చలికాలంలో అసలు కాటన్ దుస్తులు వేయవద్దు. వీటివల్ల బాడీ తొందరగా చల్లగా అయిపోతుంది. మార్కెట్లో లోదుస్తుల్లో కూడా స్వెటర్లు లభిస్తాయి. వీటిని పిల్లలకు వేయడం వల్ల వారికి వెచ్చగా ఉంటుంది. సాధారణంగా పిల్లల చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. తప్పకుండా వారి చర్మ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. చలి కాలంలో వారి చర్మానికి ఏదైనా లోషన్, ఆయిల్ పూసినట్లయితే నెమ్మదిగా మాత్రమే పూయాలి. లేకపోతే చలికి వారి చర్మం మందుతుంది. అయితే చలికాలంలో పిల్లలకు రోజూ స్నానం చేయకూడదు. ఒకవేళ చేసిన కూడా కేవలం వేడి నీటితో మాత్రమే చేయాలి. లేకపోతే పిల్లలకు జలుబు, దగ్గు, జ్వరం, ఇన్ఫెక్షన్లు వంటివి సోకే ప్రమాదం ఉంది. ఈ కాలంలో పిల్లల పాదాలకు సాక్స్, చేతులకు గ్లౌజ్ వంటివి పెట్టండి. వీటివల్ల వారు చేతులు వెచ్చగా ఉంటాయి. అలాగే పిల్లలకు కొబ్బరి నూనె కాస్త నెమ్మదిగా మసాజ్ చేయండి. దీనివల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. ముఖ్యంగా పిల్లలను ఈ కాలంలో రోజూ 10 నిమిషాల పాటు ఎండలోకి తీసుకెళ్లండి. అది కూడా ఉదయం పూట మాత్రమే తీసుకెళ్లడం వల్ల ఆరోగ్యానికి మంచిది. దీనివల్ల పిల్లలకు విటమిన్ డి అందడంతో పాటు రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం ధ్యేయం

**: పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన,**

**: భవనాల ప్రారంభోత్సవం**

**: మంత్రి సీతక్క**



జననినాదం,ఉట్నూర్ 14:గిరిజన గ్రామాల్లో కనీస సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడంతో పాటు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఉట్నూర్ లో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన, భవనాల ప్రారంభోత్సవం కార్యక్రమాలకి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గన్నారు. మంత్రి సీతక్క ఉట్నూర్ కి రావడంతో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ విఠల్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్ చార్జి ఆత్రం సుగుణక్క, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా,జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ స్వాగతం పలికారు.మండలంలో పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శంభూగూడ నుండి శివనూర్ గ్రామం వరకు 3 కోట్ల 24 లక్షల రూపాయలతో, లక్కారం నుండి చింతగూడ వరకు 8 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేశారు. అక్కడి నుండి గొండ్ గూడ జీ పంచాయతీలో రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన భవనాన్ని మంత్రి ప్రారంభించి పంచాయతీ సెక్రటరీని సన్మానించారు. అనంతరం మండలంలోని శ్యాంపూర్ లో



రూ.12 లక్షలతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కోళ్లఫామ్, చెక్ డ్యాం, పొలంబాట అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. 124 స్వయం సహాయక సంఘాలకు 7 కోట్ల 59 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కు అందించి, ఐటీడీఏ ఆధ్వర్యంలో ఫేస్ 1లో ట్రైకార్ సబ్సిడీ కింద 7.5 లక్షల చెక్కును ఇంద్రవెల్లి ఎఫ్పీఓ సభ్యులకు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాల్లో పాల్గన్నారు.

అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. ఆశ్రమ, గురుకుల తదితర పాఠశాలల్లో నూతన మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించాలన్నారు. భోజనం విషయంలో నాణ్యత పోలిస్తే సహించేది లేదన్నారు. పౌష్టికాహారాన్ని అందించి విద్యార్థుల సంక్షేమాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. చిన్నారులకు మంత్రి స్వయంగా పౌష్టిక ఆహారాన్ని తినిపించి, గర్భవతులకు శ్రీమంతపు కానుకలు అందజేశారు. అంతకుముందు సెల్ఫీ పాయింట్ వద్ద ఎమ్మెల్యేబోజ్జుతో కలిసి ఫొటో దిగారు. మంత్రి రాకతో పలువురు నాయకులు మంత్రిని కలిసి వినతి పత్రాలను అందించారు. ఉట్నూర్ సాహితీ వేదిక ఆధ్వర్యంలో కవి జాదవ్ మురళీ రచించిన మహా నినాదం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, అధికారులు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోషక ఆహారం అందించడమే ధ్యేయంలి

♦ **సి ఈ ఓ లక్ష్మీనారాయణ**

**జననినాదం,కెరమెరి14:** వసతి గఅహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పోషకాహారం అందించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కఅషి చేస్తుందని జడ్పి సిఈఓ లక్ష్మి నారాయణ, ఎంపిడిఓ అంజత్ పాషా అన్నారు. ప్రభుత్వం వసతి గఅహాల్లో ని విద్యార్థులకు మెనూ,కాస్మోటిక్ ఛార్జిలను పెంచిన నేపథ్యంలో శనివారం హట్టి ఆశ్రమ, బాబేఝరి ఆశ్రమ పాఠశాలల్లో కొత్త మెనూ ప్రారంభోత్సవానికిముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. మెనూ, కాస్మోటిక్ చార్జీలను ఇంతకు ముందు కంటే 40 శాతంగా అభినందనీయమన్నారు. వసతి గఅహాల్లో చదువుకునే విద్యార్థులందరికీ ఒకే రకమైన ఆహారాన్ని అమలు చేయడం తో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందని తెలిపారు.వసతి గఅహాల్లో అమలు చేయాలని పాఠశాలల సిబ్బందికి సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం భాగస్వామ్యం



కావాలంటే అన్నారు ఈ కార్యక్రమం లో ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పంచ పూల, జంగు, పంచాయతీ కార్యదర్శులు సతీష్,జాడే పెంటూ తదితరులు పాల్గన్నారు.

# 2021లో ప్రతి గంటకు నీట మునిగి 30 మంది మృతి : డబ్ల్యుహెచ్ఓ నివేదిక

జెనీవా : గత కొన్ని సంవత్సరాలుగా నీటి ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగానే సంభవిస్తున్నాయి. నీట మునిగి మృతి చెందారనే వార్తలు తరచూ వింటూనే ఉన్నాం. ఈ నేపథ్యంలో ఒక్క 2021 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా మూడు లక్షలమంది నీటిలో మునిగి చనిపోయినట్లు తాజాగా డబ్ల్యుహెచ్ (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) నివేదిక తెలిపింది. ఈ లెక్కల్నిబట్టి చూస్తే.. బహుశా ప్రతి గంటకు 30 మంది నీటి ప్రమాదాల వల్ల చనిపోయారని డబ్ల్యుహెచ్ఓ అంచనా వేసింది. ఈ మేరకు శుక్రవారం (డిసెంబర్ 13) డబ్ల్యుహెచ్ఓ విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. ప్రత్యేకించి తక్కువ ఆదాయం, మధ్యస్థ ఆదాయం గల దేశాల్లో ఈ ప్రమాదాలు 92 శాతం సంభవించాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఇక 2021లో సౌత్ ఈస్ట్ ఆసియా దేశాల్లో (భారత్‌తో సహా)83 వేల మరణాలు సంభవించాయి. ఇవి మొత్తం మరణాల శాతంలో 28 శాతంగా ఉందని ఈ నివేదిక పేర్కొంది.

శుక్రవారం జెనీవాలో జరిగిన సమావేశంలో డబ్ల్యుహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయసస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ నివేదికపై మాట్లాడారు. నీటి ప్రమాదాలపై దేశాలు అవగాహన పెంచుకోవడానికి, నివారణ వ్యూహాలకు సంబంధించి మార్గనిర్దేశం చేయడానికి, నీటి ప్రమాదాల కేసుల్ని ట్రాక్ చేయడానికి ఈ నివేదిక ఉపయోగపడుతుందని ఆంథోమ్ అన్నారు.

2000 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా భారత్‌తో సహా 139 దేశాల్లో నీటి ప్రమాదాలతో చనిపోయేవారి శాతం 38 శాతం తగ్గింది. 2000 కంటే.. 2021లో అంటే గడచిన ఇరవై ఏళ్లలో ఈ మరణాల నివారింపులో పురోగతి ఉన్నప్పటికీ.. వివిధ దేశాల మధ్య అసమానత ఉంది. యూరోపియన్ దేశాల్లో ఈ ప్రమాదాల్లో మరణించే వారి శాతం 68 శాతం, సౌత్ ఈస్ట్ ఆసియా దేశాల్లో 48 శాతం తగ్గినట్టు నివేదిక తెలిపింది.

ముఖ్యంగా చిన్నారులు, యువతే ఈ ప్రమాదాల్లో ఎక్కువగా చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న చిన్నారుల మరణాల శాతం దాదాపు 24 శాతం ఉంది. ఇక 5-14 సంవత్సరాల మధ్య వయసులో గలవారు 19 శతం, టీనేజ్ అండ్ యూత్ 15-29 మధ్య వయసుగలవారు 14 శాతంగా ఉంది. భారత్‌లో 26 శాతం (30-44 మధ్య వయసు), 25 శాతం (18-29 వయసు), 17 శాతం (45-59 వయసు), 12 శాతం (0-13 వయసు), 10 శాతం (14-17), 10 శాతం (60 ఏళ్లకు పైబడినవారు)గా ఉంది.

ఈ ప్రమాదాలు ఇలానే కొనసాగితే.. భవిష్యత్తులో మరింత మంది చనిపోయే అవకాశం ఉందని డబ్ల్యుహెచ్ఓ హెచ్చరించింది. 2050 నాటికి 7.2 మిలియన్ల కంటే ఎక్కువమంది నీటి ప్రమాదాల్లో చనిపోయే అవకాశం ఉందని, ఈ ప్రమాదాల్లో ప్రధానంగా చిన్నారులే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఈ నివేదిక తెలిపింది. బహుశా భవిష్యత్తులో నీటికుంటలు, బోరుబావులు, పర్యాటక ప్రాంతాల్లో సంభవించే ప్రమాదాలను తగ్గించడానికి ప్రభుత్వాలు తగినంత దృష్టి పెట్టాలని, ప్రమాదాల నివారణ కోసం తగినంత నిధులు కేటాయించాలని డబ్ల్యుహెచ్ స్పష్టం చేసింది. ప్రభుత్వాలు గనుక చర్యలు చేపట్టకపోతే.. వాటికోసం పెట్టుబడి పెట్టకపోతే సైలెంట్ కిల్లర్‌గా ప్రాణాల్ని తోడేస్తుందని డబ్ల్యుహెచ్ హెచ్చరించింది.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు**

**5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం**

**బోనకల్ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఉపముఖ్య మంత్రి**



ఖమ్మం :జననినాదం,డిసెంబర్ 14: రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బ్యాండ్ మేళాలు, వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని డిప్యూటీ సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ మానవ వనరులే రాష్ట్రంలో బలమైన వనరులని, వీరి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా ప్రజా ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకున్నదని అన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉ



ందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. పిల్లలు బాగా చదువుకొని విజయం సాధించాలని, విద్యార్థులు విజయం సాధిస్తే ప్రభుత్వం చాలా సంతోష పడుతుందని అన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌళిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని, వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీనివల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని, ఖజానాపై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల



ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం లో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లి దండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రతి పేదవాడికి సమీకృత గురుకులాల్లో అడ్మిషన్స్ దొరికే వరకు అవసరమైన పాఠశాలల నిర్మాణం చేస్తామని అన్నారు. బోనకల్ మండలం లక్ష్మీపురం వద్ద యంగ్ ఇండియా సమీకృత విద్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశామని, త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామని అన్నారు. గురుకులాలకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యాపకులు అంతే జాగ్రత్తగా చూసు కోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని , ఉపాధ్యాయులు పిల్లలచే పూజింపబడాలని కోరుకుంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు మహిళా సంఘాలచే కల్పించామని, గతంలో నిర్లక్ష్యం వహించిన డీఎస్సీని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టి 11 వేల మంది టీచర్లను భర్తీ చేశామని, త్వరలో మరో 6000 టీచర్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 55 వేలకు పైగా నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, స్వయం ఉపాధి ద్వారా మిగిలిన యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా 40 శాతం డైట్ చార్జీలను పెంచడం ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా నడిచే కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ గురుకులాలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు అమలు అవుతాయని అన్నారు. అనంతరం విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులలో కలిసి ఉప ముఖ్యమంత్రి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహా రావు, ఆర్.సి.ఓ., ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన పరీక్షలు



కమాన్ పూర్ జననినాదం,డిసెంబర్ 14: పాలకుర్తి మండలం లంబాడి తండాలో క్షయ వ్యాధిపై వైద్యశాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. లంబాడి తండా లో నిక్షయ్ శివర్ 100 రోజులు టి బి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.. క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని నిత్యం దగ్గు వస్తే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పరీక్షల్లో వా వాటి నమూనాలు పెద్దపల్లి ఆస్పత్రికి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ బి సూపెర్వైజర్ గోపికృష మరియు శ్రావణి ఏఎన్ఎం లలిత ఆశలు వనిత, రాజేశ్వరి పాల్గొనడం జరిగింది... గ్రామంలో 40 మందికి తెమడ పరీక్షలు నిర్వహించడం జరిగింది

జననినాదం

# నువ్వు నాలో స్ఫూర్తిని నింపావు

## రానాకు సమంత బర్త్‌డే విషెస్



రానా దగ్గుబాటి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదే సమయంలో సినీ సెలబ్రిటీలు సైతం రానాకు విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలో స్టార్ నటి సమంత సైతం రానాకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలియజేశారు. 'హ్యాపీ బర్త్ డే రానా. నువ్వు చేసే ప్రతి పనిలోనూ వంద శాతం ఫోకస్ పెడుతుంటావు. ఈ విషయంలో నీ నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందాను. నేను ఎప్పటికీ నీ అభిమానినే. దేవుడు ఆశీర్వాదులు నీకు ఎప్పుడూ ఉండాలి' అంటూ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, రానా ప్రస్తుతం సరికొత్త టాక్ షోతో ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'నం1 యారి' అంటూ ఓటీటీలో సందడి చేసిన రానా.. ఇప్పుడు 'ది రానా దగ్గుబాటి షో' అనే పేరుతో అభిమానులను అలరిస్తున్నాడు. ఈ షో ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో నవంబర్ 23 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది.




# ఖైదీ నెంబర్ ౭౬౯౭

## జైలులో బన్నీ ఏం చేశాడంటే..?



సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. శుక్రవారం అరెస్ట్ అవ్వడంతో చంచల్‌గుడా జైలుకు తరలించగా.. హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. అయితే విడుదలకు సంబంధించి ఫార్మాలిటీస్ పూర్తికాకపోవడంతో నైట్ అంతా జైలులోనే గడిపాడు అల్లు అర్జున్. అయితే జైలులో ఉన్న అల్లు అర్జున్‌కి అధికారులు ఎలాంటి వసతి కల్పించారు. బన్నీ ఎలా ఉన్నాడు అనే దానిపై ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి. అల్లు అర్జున్‌ని చంచల్‌గుడాలోని వీఐపీ బ్లాక్ ఉంచినట్లు తెలుస్తుంది. ఇక జైలులో ఉన్న అల్లు అర్జున్‌కు అండర్ ట్రయల్ ఖైదీగా యూటీ 7697 నంబర్‌ను అధికారులు కేటాయించారు. రాత్రంతా మంజీరా బ్యారక్‌లోని బ్లాక్ -1లో అల్లు అర్జున్‌ని ఉంచగా.. తెల్లవారేవరకు అల్లు అర్జున్ నిద్రపోకుండానే గడిపినట్లు తెలుస్తుంది. అల్లు అర్జున్ పడుకునే ముందు జైలు సిబ్బంది రగ్గు దుప్పటి ఇచ్చినట్లు సమాచారం. అయితే వీటిని తిరస్కరించి అల్లు అర్జున్ నేలపైనే పడుకున్నట్లు.. ఇక జైలులో ఉన్నంత సేపు అధికారులతో తప్ప ఎవరితో బన్నీ మాట్లాడలేదని తెలుస్తుంది. రాత్రి జైలులో అధికారులు భోజనం అందించగా.. కొంచెం తిని పక్కన పెట్టినట్లు తెలుస్తుంది. ఉదయం 5.45 గంటలకు బన్నీని జైలు నుంచి బయటకు తీసుకువచ్చి.. విడుదలకు సంబంధించి ఫార్మాలిటీస్ పూర్తిచేసినట్లు.. ఉదయం 6.39 గంటలకు విడుదల చేసినట్లు సమచారం.

# మీ ఘటనలో మీడియా తప్పు లేదు : మంచు మనోజ్

మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో జర్నలిస్ట్‌కు తీవ్రగాయాలు కాగా.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలి అంటూ జర్నలిస్ట్ సంఘాలు అన్నీ ధర్నా చేయడం మొదలు పెట్టాయి. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి మోహన్ బాబు క్షమాపణలు తెలుపగా.. తాజాగా ఈ విషయంపై నటుడు మంచు మనోజ్ స్పందించాడు. ఈ ఘటనలో మీడియా తప్పు లేదు. నిస్సహాయ స్థితిలో నేను మీడియాను లోపలికి తీసుకువెళ్లాను. మా ఇంట్లోకి నన్ను అనుమతించకపోవడంతోనే మీడియా ప్రతినిధులను వెంటబెట్టుకుని తీసుకువెళ్లా. లోపలికి వెళ్లిన అనంతరం తనపై దాడి జరిగింది. ఈ ఘటనలో అసలు మీడియా తప్పు లేదు అంటూ మనోజ్ చెప్పుకోచ్చాడు.



## అల్లు అర్జున్‌ను చూసి ఎమోషనల్ అయిన చిరంజీవి భార్య

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసులో అరెస్టైన టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలు నుంచి శనివారం ఉదయం 6.40 గంటలకు విడుదలయిన విషయం తెలిసిందే. జైలు నుంచి ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బన్నిని పరామర్శించేందుకు సినీ సెలబ్రిటీలు అల్లు నివాసానికి చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే అక్కడకి చేరుకున్న అల్లు అర్జున్ మేనత్త, చిరంజీవి భార్య సురేఖ అల్లు అర్జున్‌ను చూసి భావోద్వేగానికి గురైంది. అల్లు అర్జున్ కూడా మేనత్తని చూసి దగ్గరికి వెళ్లి హాగ్ చేసుకున్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## ఇది ముమ్మాటికీ రాజకీయమే

చిక్కడ పల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం.. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడం.. హైకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేయడం.. రాత్రంతా బన్నీ జైల్లోనే ఉండటం అందరికీ తెలిసిందే. శనివారం ఉదయమే బన్నీని జైలు నుంచి విడుదల చేశారు. ఇక సెలెబ్రిటీలు అయితే బన్నీకి అండగా నిలిచారు. టాలీవుడ్ మొత్తం కదిలివచ్చింది. అల్లు అర్జున్ కోసం బాలీవుడ్ స్టార్లు కూడా మాట్లాడి మద్దతు తెలిపారు. ఇక సోషల్ మీడియాలో బన్నీ అరెస్ట్ మీద భిన్న వాదనలు అయితే వినిపించాయి. స్టార్ అయితే ఏంటి? నేషనల్ అవార్డు విన్నర్ అయితే ఏంటి? చట్టం ముందు అందరూ సమానులే.. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది అని కొందరు అన్నారు. ఇక రేవంత్ రెడ్డి కక్ష్య సాధింపు చర్యలు అంటూ ప్రతి పక్షాలు మండిపడ్డాయి. ఈ హడావిడిలో పూనమ్ కౌర్ కూడా కొన్ని సెటైర్లు వేసింది. అల్లు అర్జున్ ఫోటోలను షేర్ చేస్తూ.. నా ఫేవరేట్ హీరో అని చెప్పింది. ఇక తాజాగా మరో ట్వీట్ వేసింది. ఇందులో అధికారాన్ని దుర్వినియోగం చేయడమే రాజకీయం.. ఆ అధికారాన్ని ప్రజల అభివృద్ధికి వాడటమే నాయకత్వం అంటూ కౌంటర్ వేసింది. అంటే రేవంత్ రెడ్డి తన పవర్‌ను మిస్ యూజ్ చేస్తున్నాడని, రాజకీయాలు చేస్తున్నాడని పూనమ్ కౌర్ చెప్పకనే చెబుతూ కౌంటర్లు వేసింది. అల్లు అర్జున్ మాత్రం బయటకు వచ్చి మీడియాతో మాట్లాడుతూ.. చట్టపరిధిలో ఈ కేసు ఉందని, భారత న్యాయ వ్యవస్థ మీద తనకు పూర్తి నమ్మకం ఉందని, ఈ కేసు గురించి తాను బయట మాట్లాడను అని చెప్పేసి వెళ్లిపోయాడు. మరి నెక్స్ట్ బన్నీ ఎలాంటి స్టెప్ తీసుకుంటాడో చూడాలి. నాలుగు వారాల అనంతరం ఈ కేసులో ఏ ట్విస్టులు చోటు చేసుకుంటాయో చూడాలి.

# అల్లుఅర్జున్ అరెస్టుపై ప్రముఖ నటుల కామెంట్లు

సినిమా వాళ్లకు సంబంధించిన ఏ విషయంలోనైనా ప్రభుత్వ అధికారులు, మీడియా చూపించే అత్యుత్సాహం సాధారణ పౌరుల రక్షణలో కూడా చూపించాలని కోరుకుంటున్నా. మనం మంచి సమాజంలో జీవించాలి. ఇదొక దురదృష్టకర ఘటన. దీని నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాలి. ఇకపై మరిన్ని జాగ్రత్తలు పాటించి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలి. ఇక్కడ మనందరి తప్పు ఉంది. ఒక వ్యక్తిని నిందించడం కరెక్ట్ కాదు.

**- నాని**

నమ్మలేక పోతున్నా ప్రస్తుతం జరుగుతున్నది నమ్మలేక పోతున్నా. జరిగిన సంఘటన దురదృష్టకరం, చాలా బాధాకరం. అయితే, తప్పంతా ఒక వ్యక్తిపైకి నెట్టడం సమంజసం కాదు.

**- రష్మిక**

బాధాకరం సంధ్యా థియేటర్ వద్ద జరిగిన ఘటన బాధాకరం. మరిన్ని జాగ్రతలు తీసుకుని ఉండాల్సింది. ఈ ఘటనకు అల్లు అర్జున్‌ని బాధ్యుడిగా చేయడం దారుణం. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి.

**- అనిల్ రావిపూడి**

దురదృష్టకరం థియేటర్ వద్ద ఘటన దురదృష్టకరం. ఒక తల్లి ఆ రోజు ప్రాణాలు కోల్పోయింది. కానీ ఈ రోజు అల్లు అర్జున్ పట్ల జరిగింది మాత్రం చాలా కఠినమైన చర్య.



**- అడవి శేష్**

అన్యాయం ఈ ఘటన బాధాకరం. భద్రతాపరమైన, ఇతర అంశాలను నటీనటులు ఒక్కరే చూసుకోలేరు. జాగ్రత్తగా ఉండాలని మాత్రమే వాళ్లు చుట్టు పక్కల వారికి సూచిస్తుంటారు. ఒక వ్యక్తిని మాత్రమే నిందించడం అన్యాయం.

**- వరుణ్ ధావన్**

జవాబు చెప్పాలి అల్లు అర్జున్ ఏమైనా టెర్రరిస్టా? ఇంట్లోకి దూరి అరెస్ట్ చేయడం ఏమిటి? ఈ అరెస్టుపై రేవంత్ రెడ్డి అందరికీ జవాబు చెప్పాలి.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem
(Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.